ChimataMusic.com
Patha Patala Parnasala

# నీలగిరి చల్లన.. నీ ఒడి వెచ్చన

చిత్రం: జీవితంలో వసంతం (1977)

పాడినవారు: బాలు, వాణీ జయరాం

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

నీలగిరి చల్లన.. నీ ఒడి వెచ్చన

నీలగిరి చల్లన.. నీ ఒడి వెచ్చన

నువ్వు నేను ఒకటైతే నూరేళ్ళు పచ్చన

నీ మది కోవెల.. అన్నది కోయిల

నీ జత నేనుంటే బ్రతుకే ఊయల

ChimataMusic.com
Patha Patala Parnasala

నీలాల మబ్బులలో.. తేలి తేలి పోదామా..

సోలి సోలి పోదామా

ప్రియతమా..

ప్రియతమా

ఓ ఓ ఓఓ ఓ... నీలగిరి చల్లన.. నీ ఒడి వెచ్చన

నీ మది కోవెల.. అన్నది కోయిల

చరణం 1:

నీ లేడి కన్నులలో.. మెరిసే తారకలు

నీ లేత నవ్వులలో.. విరిసే మల్లికలు

నీ మాట వరసలలో వలపే వెల్లువగా

నీ పాట తోటలలో పిలుపే వేణువుగా

పులకించిన నా మదిలో పలికించిన రాగాలు

చెలరేగిన వయసులో తీయని అనురాగాలు

ఇదే ఇదే లే జీవితం

లల.. లల

జీవితంలో వసంతం

ఆ ఆఆ అ.. ఇదే ఇదే లే జీవితం

అహా.. అహా

జీవితంలో వసంతం

నీలాల మబ్బులలో.. తేలి తేలి పోదామా..

సోలి సోలి పోదామా

చరణం 2:

ఈ ఏటి తరగలలో.. గలగలలే నీ గాజులుగా

ఈ కొండగాలులలో.. హో ఆ ఆ.. గుసగుసలే నీ ఊసులుగా

ChimataMusic.com

ఈ సంధ్య వెలుగులలో కలయికలే కవితలుగా

ఈ కౌగిలింతలలో అల్లికలే మమతలుగా

తొలిపువ్వుల చిరునవ్వుల సిరిమువ్వల సవ్వడిలో

మరుమల్లెల విరిజల్లుల మనసిచ్చిన నీ ఒడిలో

ఇదే ఇదే లే జీవితం

లల.. లల

జీవితంలో వసంతం

ఆ ఆఆ అ.. ఇదే ఇదే లే జీవితం

ఒహో.. ఒహో

జీవితంలో వసంతం

నీలాల మబ్బులలో.. నీలాల మబ్బులలో

తేలి తేలి పోదామా.. తేలి తేలి పోదామా